


# ముందడుగు వెయ్యండి

డి.కామేశ్వరి

బిందూ చచ్చిపోయింది! చచ్చిపో ం, చంపేశారు!..బలవంతానచంపారు. ఏచట్ట ా శిక్షించ లేని విధంగా హింసించి...హింసిం ... చంపారు—మాటలతో !! యిరవై ఏళ్లు లే .. పాదాలకి పారాణి యింకా పూర్తిగా ని బిందుని చంపారు....ఆ చక్కని లేచి ు లాంటి కోమలమైన ఆ మొహం ఎంత ృ తంగా నల్ల బడింది! బెదురు చూపులు చ సే ఆ చక్కని పెద్దకళ్ళు....యింక ఎవరికి ర మన్నట్టు నిశ్చలంగా నిల్చిపోయాయి! నోరువిప్పి మాట్లాడితే నోటిమీద వాతలు పెడతారేమోనన్నట్టు పెదవి విప్పని బిందు యిప్పుడింకేం చేస్తారన్నట్టు వెక్కిరిస్తున్నట్టు, నోట్లోనాలుక బయట పెట్టి భయపెడ్తోంది. చాకిరి చేసి చేసి అలసిన ఆమె చేతులు యింక విశ్రాంతన్నట్టు నిశ్చలంగా వేలాడుతున్నాయి. క్షణం విశ్రాంతిలేకుండా అరిగిన ఆపాదాలు యింక నడవక్కరలేదన్నట్టుగా శాశ్వత విశ్రాంతి తీసుకుంటున్నాయి.

బిందూ మరణానికి ఎవరు కారణం ! ?.... భర్తా, అత్తమామలా, సమాజమా!.... మారని వ్యవస్థా !....ఏది !

బిందూని చూస్తుంటే మనసు ఆక్రోశించింది! దుఃఖం, కసి, నిస్సహాయత ఏవేవో భావాలు ముప్పిరిగొన్నాయి. గుండెలు బరువెక్కాయి. చుట్టూవున్న గుంపు మాటలు వినబడటంలేదు. అక్కడుండలేక యింట్లోకి వచ్చేసి కుర్చీలో కూలబడింది మాలతి. "బిందూని చంపేశారండీ బలవంతంగా" గొంతురుద్ధమవుతుండగా అంది మాలతి-ప్రకాష్‌విషాదంగా నిట్టూర్చి "ప్చ్..." అన్నాడు యింకేం అనాలో తెలియక-"పిచ్చిపిల్ల అనవసరంగా ప్రాణాలు తీసుకుంది—నూరేళ్ళ బతుకు యిరవై ఏళ్ళకే సమాప్తం చేసుకుంది. కాస్త ఓర్పు వట్టాల్సింది...కొన్నాళ్ళకి అలవాటయి సాధింపులు మానేవారు. ఎవరు ఎన్నాళ్ళు అంటారు, విసుగెత్తి వాళ్ళే మానేవారు"-ప్రకాష్ నెమ్మదిగా అన్నాడు.


"హు....అనవవరంగా ప్రాణాలు ఎవరూ తీసుకోరండీ. ఆ పిల్ల మనసు ఎంత నలిగిపోయిందో....మానసికంగా ఎంత క్షోభ, అవమానం, ఎంత హింస పొందిందో. జీవితంలో మంచి రోజులు వస్తాయన్న ఆశవుంటే బతుకు పట్ల ఆశవుంటుంది. ఏ ఆశా లేనంతగా ఆమె విరక్తిలో పడిపోయి యింకో గత్యంతరం కనపడక యింతకు తెగించింది.. వాళ్లు మనుష్యులు కారు....రాక్షసులు...." ఆవేశంగా కళ్ళు తుడుచుకుంటూ అంది మాలతి "ఆ అత్తగారు.. మెత్తని కత్తి".

"హు....మనం ఏం చెయ్యగలం?"

"నా వళ్లు దహించుకు పోతూంది.... వింటున్న నాకే యిలా వుంటే పాపం ఆ అమ్మాయి ఎలా భరించిందో.... యిలాంటి వాళ్ళని వదలకూడదు.... పేపరు తెరిస్తే చాలురోజుకి కనీసం ఒకటన్నా యిలాంటి చావులే.... కట్న కానుకలు తేలేదని అత్తమామలు, భర్త మాటలతో హింసిస్తుంటే ఏం చెయ్యలేక ఎంతమంది అమ్మాయిలు చచ్చిపోతున్నారో తెలుసా! మనం ఏం చెయ్యలేమని చేతులు ముడుచుకు కూర్చోవలసిందేనా"....తీక్షణంగా అంది మాలతి.

"పోలీసులతో చెవుదాం - వీళ్ళు గవ్‌చివ్‌గా శవాన్ని వెంటనే తీసికెళ్ళి పోతారు పోలీసులకి తెలిసేలోగా. ఇది ఆత్మహత్య కాదని హత్య అని.... ఫిజికల్‌గా కాక పోయినా మానసికంగా హత్య చేశారని దానికి కారణం వీళ్లు అని చెపుతా.... మీరు వెళ్ళి పోలీసు స్టేషనులో కంప్లయింట్ యివ్వరండి"

"నీకేం పిచ్చా....పోలీసులు....గొడవా.... యిదంతా మనకెందుకు,....యింతకీ వాళ్ళు ఆ అమ్మాయిని హింసించారనడానికిసాక్ష్యాలు ఏమున్నాయి.... కేసు పెట్టగానే సరికాదు, సాక్ష్యాలు చూపించాలి. మధ్య మనకెందుకీ గొడవ.... సాక్షాలంటూ కోర్టులంట తిరగాలి




....పిచ్చిమాటలు మాట్లాడకు.." తీక్షణం అన్నాడు.

"హు.... ఎవరికి వాళ్ళం యిలా అనుకుంటూ జరుగుతున్నవి చూసికూడా చేతు ముడుచుకుని, కళ్ళుమూసుకొని కూర్చుంటూ కనకనే యిలా యింతమంది అమ్మాయిలు అన్యాయంగా బలయిపోతున్నారు. ప్లీజ్ వెళ్లండి పోలీస్ స్టేషనుకెళ్లి కంప్లెయింటు యిచ్చి రండి. యిలా ఆత్మహత్య చేసుకుందంటే దానికి ఇంట్లో వాళ్ళ హింస కారణం అని చెప్పండి. "మాలతీ చూడు మనం యిరుగు పొరుగు వాళ్ల మధ్య చెడ్డ పేరు వస్తుందేమో, వీళ్లతో శతృత్వం వస్తుంది..... నలుగురి మధ్య బతకవలసిన వాళ్ళం. వాళ్లేం అంటారో."

"ఇరుగు పొరుగు- యిలాంటి యిరుగు పొరుగు వున్న ఒకటే లేకపోయినా ఒకటే యిక్కడుండలేకపోతే యింకోచోటికి పోతాం. మీరిలా మాట్లాడుతూ కూర్చోండి. వాళ్ళ తల గప్ చిప్ గా దహనం చేసేస్తారు– చూడండి ఆ అత్తగారు ఏం తెలీనట్లు ఎలా పడి పడిదీ లుతీస్తూ అందరిని నమ్మిస్తూందో చూడండి, ఆ మొగుడు చూడండి వున్నన్ని రోజులు పెళ్లాం సంగతి పట్టించుకోకుండా, భార్య అవమానం తన అవమానం అనికూడ ఆలోచించకుండ యిష్టం వచ్చినట్ట హింసించాడు. అందరికి లోకువచేసి ఏడ్పించాడు. యిప్పుడు లేని దుఃఖం నటిస్తున్నాడు. ఇలాంటి వాళ్ళని జైలుకీడ్పించి ఓ ఏడాది జైల్లో కూచోబెడితే వచ్చే పెళ్లానన్న హింసించకుండ జాగ్రత్తగా వుంటారు- చెప్పండి మీరు వెళతారా.... నన్ను వెళ్ల మంటరా పోలీసు స్టేషన్ కి.... ఈవిషయం పోలీసుల దృష్టిలో తేకుండా మాత్రం వదలను." స్థిర నిశ్చయంగా అంది మాలతి.

○ ○ ○

"ఆత్మహత్య చేసుకున్న శ్రీమతి బిందు కపాడియాకి మీకు ఏం సంబంధంవుంది-." యిన్స్పెక్టరు మాలతిని అడిగిన మొదటి ప్రశ్న-

మాలతి సూటిగా అతనివంక చూచింది.-"సాటి స్త్రీగా ఆమె నాకు బంధువు." ఇన్స్పెక్టరు సాలోచనగా తలపంకించాడు.

"ఈ ఆత్మహత్యకి కారణం భర్త, అత్తమామలు అని నిరూపించడానికి మీ దగ్గర ఆధారాలేమైనా ఉన్నాయా?"

ఇన్స్పెక్టర్.... ఒక అమ్మాయి పట్టుమని యిరవై సంవత్సరాలయినా లేని, కొత్తగా పెళ్లయి, జీవితం అంతా ముందే వున్న ఆమె ఆత్మహత్య చేసుకుందంటే ఆమె మనసు ఎంత క్షోభించిందో, ఆమె ఎంతఅవమానం, హింసకి గురయిందో దానివల్లే తెలుస్తుంది ఏ అత్తగారూ పరాయి వాళ్ళ ఎదుట దోషి అవడానికి ప్రయత్నించదు. శాస్త్రోక్తంగా చదువుకున్న భర్త భార్యని నలుగురికి తెలిసేట్టు హింసించి తను కిరాతకుడుగా ప్రపంచానికి తెలుపుకోడు. యిలాంటివన్నీ నాల్గు గోడల మధ్య జరగే విషయాలు! ఇలాంటివన్నీ లోపల లోపల జరుగుతాయి. అనుభవించే వారికి తప్ప అర్థమవని బాధ అది. అంచేత యిన్స్పెక్టర్ మీకు సాక్ష్యం కావాలంటే చూపడానికి ఆమె తండ్రి వ్రాసిన ఉత్తరం తప్ప యింకే సాక్ష్యంలేదు. ఆ ఉత్తరం చదివితె అత్తవారింట్లో కట్నకానుకలు చాలని కారణంగా హింస అనుభవిస్తున్న కూతురి ఆవేదన అర్థం అయి నిస్సహాయంగా చేతులు ముడుచుకున్న ఆ తండ్రి ఆవేదని, అశక్తత అర్థం అవుతుంది, ఆ ఉత్తరం వల్ల కనీసం బిందు అత్తింట సుఖంగా లేదన్నది అర్థం అవాలి మీకు!" ఆవేశంగా అంది "ఆ అమ్మాయి ప్రతివిషయం నాకు చెప్పేంది. ఒకసారి."

"మేడమ్, మీ ఆవేశం. ఆవేదన నాకర్థ అయింది. సాటి స్త్రీగా మీ కామెపట్ల ఎంత సానుభూతి వుందీ, తోటి మనిషిగా నాకూ అన్యాయంగా బలైనా ఆ అమ్మాయి పట్ల జాలి వుంది! కాని ఓ పోలీసాఫీసరుగా నా కర్తవ్యం నెరవేర్చాలంటే బిందూ ఆత్మహత్యకి భర్త, అత్తగారు కారణం అన్నది. నిరూపించడానికి సాక్ష్యాలు కావాలి- మాతో పోట్లాడినట్లు మాటలు చెప్పిన దానికి మీరు ఏ సాక్ష్యాం చూపిస్తారు. ఆ అమ్మాయి మీతో చెప్పడం ఎవరు విన్నారు?...."

"హు, సాక్ష్యం .... సాక్ష్యం- అడగకుండనా యింట్లో అత్తగారి దెప్పుళ్ళు. పిల్లిమీద, ఎలుకమీద పెట్టి సాధించడం, అవహేళనగా మాట్లాడటం, యింటి కెవరు వచ్చినా మా చిన్నకోడలు తెచ్చింది సోఫాలు, మంచాలు, డ్రెస్సింగు టేబిలు అంటూ గొప్పగా చెప్పి, పెద్ద కోడలు వంక హేళనగా చూస్తూ మా పెద్దకోడలు తెచ్చిందీ పరువులు రెండు అని చెప్పే అత్తగారిలో క్రూరత్వం, జాణతనానికి, అసమయంలో ఆ కోడలనుభవించే హ్యూమిలేషన్ యిదీ అని చెప్పడానికి ఎవరు సాక్ష్యం వుంటారు ఇన్స్పెక్టర్."


"మీ దగ్గర ఆ ఉత్తరం వుండడంవల కాస్త హోప్ వుంది- మేడం, నేనిప్పుడు అనుమానితులుగా భర్త, అత్తగారిని అరెస్టుచేసి తీసికెళ్ళగలనుగాని, కోర్టులో సాక్ష్యాలు లేనిదే కేసు నిలబడదు-"........

ఆ వీధిన పాతికమంది కల్సి ఒక లేడీస్ క్లబ్బు మొదలు పెట్టి వారానికి ఓ శనివారం మధ్యాహ్నం కల్సుకుని ఓ రెండు గంటలు కాలక్షేపం చేసి, ఫలహారం చేసి, టీ తాగి వెడతారు. బిందు చనిపోయిన మూడో రోజు మాలతి క్లబ్బుకెళ్లి బిందు ఆత్మహత్య వృత్తాంతం అంతా చెప్పి ఏదో చెయ్యాలని ఆరాటం వ్యక్తం చేసింది.

"మనం ఏం చేస్తాం....ఎవరింట్లో ఏం జరుగుతుందో మనకేం తెలుస్తుంది. యివాళ మనమేదో చెయ్యాలని ఏ మీటింగో పెట్టి ఉపన్యాసాలు యిచ్చినంత మాత్రాన యీమనుష్యులు మారతారా–" క్లబ్బు సెక్రటరీ మాయా ఘోష్ అంది. "పేపరు తెరిస్తే చాలు రోజుకో కట్నం బాపతు చావు కనీసం రెండు రేప్ కేసులు....ఛ....ఛ....మరీ అన్యాయం అయిపోతుంది ఆడబతుకు–" నళినీ సింగ్ ఉద్రేకంగా అంది.

"ఉద్రేకపడి ఏదో ఆవేశంగా అనుకుని మరుక్షణం మర్చిపోతాం—అలా కాకుండా యిలాంటివి అరికట్టడానికి ఏం చెయ్యాలో ఆలోచించాలి మనం—" ఉర్మిళా సన్యాల్ అంది.

"అదే నేనంటున్నది....ఈ ఢిల్లీ నిండా ప్రతి వీధికొక మహిళా మండలులున్నాయి.... ఎలాగో అలాగ ఏదో చేస్తున్నామని చూపించుకోడానికి ఆరాట పడడంతప్ప....యీ మహిళా మండలులు అన్నీ తమకి తాము ఏం చేసుకుంటున్నాయి తోటి స్త్రీకి ఏం సాయం చెయ్యగల్గుతున్నాయి—తమ స్త్రీల పునరుద్ధరణకి ఏం పాటు పడ్తున్నాయి. సంఘంలో స్త్రీ స్థానం మెరుగు పడడానికి ఏం ప్రయత్నిస్తున్నారు—రోజుకి యిలా స్త్రీలపై అత్యాచారాలు, బలత్కారాలు, యిలా వర



వధువులు కట్నాలకి బలైపోతుంటే యీ అరాచకాలు అరికట్టడానికి నడుం కట్టి ఏం చేస్తున్నాయి—మనం మన పరిస్థితి మెరుగుపరుచుకునే ఆలోచన చేయక పోవడం శోచనీయం అన్నది మాలతి ఉద్రేకంగా."

ఒక్కొక్క సభ్యులు ఆ వూర్లో ఒక్కొక్క మహిళా మండలికి వెళ్ళి విషయం వివరించి అన్ని మహిళా మండలు కలిసి వచ్చే ఆదివారం ఊరేగింపుగా ప్రధానమంత్రి అప్పాయింట్‌మెంట్ తీసుకుని కలిసి మెమొరాండం సమర్పించాలని అంతా నిర్ణయించి ఒక్కో బాధ్యత పంచుకున్నారు.

o o o

"ఒక స్త్రీగా నా తోటి స్త్రీలమీద జరుగుతున్న అత్యాచారాలకి నా సానుభూతి వుంది. ప్రధానమంత్రిగా యిలాంటివన్నీ కేవలం ప్రభుత్వం ఒకటే అరికట్టలేదు! ప్రతి స్త్రీ ఆర్థికంగా తమ కాళ్ళమీద నిలబడగలిగిననాడు పురుషాధికారానికి తలఒగ్గి నరకమైనా సహించి పడుండడమో లేదా నిస్సహాయంగా ప్రాణాలు తీసుకోవడమో జరగదు. యీ కట్న కానుకలని ఎక్కువగా సమర్థించేది, కోరేది మన స్త్రీలే. తనూ ఒక తల్లి, ఒక భార్య, ఒక చెల్లి అని ప్రతి స్త్రీ గుర్తించుకుంటే, తన కూతురూ ఒక కోడలే అని గుర్తెరిగి కోడలిని ఆదరిస్తే యిన్ని ఆత్మహత్యలు ఎందుకుంటాయి! అలా అత్తమామలు, భర్త ఆరడిపెడుతుంటే అలాంటి అమ్మాయిలు ధైర్యంగా బయటికివచ్చి దగ్గిరున్న పోలీసు స్టేషనులో రిపోర్టు చేస్తే చట్టం అలాంటి వారిని శిక్షిస్తుంది." ప్రధానమంత్రి అన్నారు అందరివంక చూస్తూ —

"కాని మేడమ్....అలా బయటికి వచ్చి కంప్లయింట్ చేస్తే యింక ఆ అమ్మాయికి యింట్లో మరింత నరకం అవదా! ఆ కోపం, కక్ష పెట్టుకుని ఆమెని మరి బతకనిస్తారా?" మాలతి ధైర్యంచేసి అడిగింది. ప్రధానమంత్రి ఈ మాట విని సాలోచనగా తలపంకించింది...."నిజమే... మీరన్నది నిజమే .... అని ఒక్క క్షణం ఆలోచించి .... "ఈ పరిస్థితిని ఎదుర్కోడానికి ఏ మార్గం అవలంబించాలో మీరే సూచన చేయండి .... ఆచరణ యోగ్యం అయితే ప్రభుత్వం ఆలోచించి అమలులో పెడ్తుంది."

ఒక్కొక్క రొక్క సలహా చెప్పారు .... కొంతమంది అమ్మాయిలకి యిల్లు కదిలి పోలీసు స్టేషన్‌కి వెళ్ళే అవకాశం వుండదు అన్నారు.... ఆ మాత్రం స్వేచ్ఛవుంటే యింకేం అన్నారు కొందరు." మేడమ్ .... ఒకసారి ఎలాగో అలాగ ఒక అమ్మాయి అత్తింట హింసపెడ్తున్నారని పోలీసు కంప్లయింట్ యివ్వగలిగితే ఆ అమ్మాయికి పోలీసు రక్షణ యివ్వాలి కనీసం కొన్నాళ్లు — అంటే, ఆ అమ్మాయి యిల్లు వదిలి వచ్చే అవకాశం వుండదు కనక ప్రతినెలకీ ఒకసారి అలాంటి అమ్మాయిల దగ్గరికి యిన్‌స్పెక్టరు వెళ్లి భర్త, అత్తమామలు బాధ పెడ్తున్నారా యింకా అంటూ పోజరు పట్టీలా నెల నెలా వెళ్ళి ఆరాతీస్తే ఆ యింట్లో వాళ్లకి భయం వుంటుంది. నెల నెల వచ్చి అడుగుతుంటే మేమేం చేసినా తట్టుకోడతాం అన్న బెదురుండి, ఇష్టం లేకపోయినా, ఎంత కోపం వున్నా హింసించడానికి జంకుతారు" మాలతి ఆలోచించి అంది - ప్రధానమంత్రి మెచ్చుకోలుగా చూసింది.

"తప్పకుండ యిది అమలులో పెట్టే ప్రయత్నం చేస్తాం - ప్రతి వ్యక్తి పోలీసు డిపార్టుమెంటుకి అలా కంప్లయింట్ యిచ్చిన అమ్మాయికి రక్షణ యిమ్మని ప్రతినెలా వెళ్లి వివరం తెల్సుకోవాలని ఆర్డరు పంపిస్తాను. అయితే వీటన్నింటికంటె ముందు మన స్త్రీలు ధైర్యంగా బయటికి వచ్చి అలా రిపోర్టు చెయ్యగలగాలి తనను తాను రక్షించుకోడానికి ప్రతిస్త్రీ ముందడుగువేస్తే వెనకాతల ప్రభుత్వం వుంటుంది. ఏ చట్టాలు, ఏ న్యాయస్థానాలు న్యాయం చేకూర్చేటట్టు చూడాలంటే మనం ముందు ఒక అడుగువేసి చూపాలి.... ఏ అన్యాయం అయినా ఎదిరించకపోతే సమసిపోదు. అప్పుడు ఈ నాడు కాకపోయినా మరో తరానికైనా స్త్రీ జీవితంలో సమస్యలు చక్కబడతాయని ఆశిద్దాం....ఇంక శలవు...." ప్రధాని రెండు చేతులు జోడించి శలవుతీసుకొని లోపలికివెళ్ళిపోయింది.

వచ్చిప్పుడున్న ఆవేశం స్థానే యిప్పుడు ఆనందం చోటు చేసుకోగా అందరూ అప్పుడే ఏదో సాధించినంత గర్వంగా ముందడుగు వేశారు.

✳

